TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 52 | శుక్రవారం 19 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## ఉద్ధవ్ సేన పార్టీ
# ఎంపీలకు విప్ జారీ



2 లో..

మహారాష్ట్రలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఉద్ధవ్ సేనలో చీలిక తప్పదన్న వార్తల నడుమ పార్టీ నాయకత్వం తాజాగా ఎంపీలకు త్రీ లైన్ విప్ జారీ చేసింది. ఢిల్లీలో నేడు జరగనున్న పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ఎంపీలు హాజరు కావాలని నిర్దేశించింది. 'పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశాము. విప్ జారీ చేశాము. ఈ విషయంలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు కూడా లేఖ రాశాము.



## రైతు భరోసా నిధుల
# విడుదలకు ముహూర్తం ఫిక్స్

### వరుసగా తొమ్మిది రోజుల పాటు నిధుల జమ
### కేబినెట్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి

2 లో..

జూన్ 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ఈ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేయనుంది. జూన్ 30వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో ఈ రైతు భరోసా నిధులను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు.





## డీఎంకేకు మరో షాక్.! టీవీకే వైపు ఎండీఎంకే.?

తమిళనాడు రాజకీయాల్లో మరో కొత్త అంశం తెరపైకి వచ్చింది. డీఎంకేకు చిరకాల మిత్రపక్షమైన మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కళగం(ఎండీఎంకే) అధికార తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో జట్టుకట్టనుందా? అనే చర్చ ఆ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైకో.. సీఎం జోసెఫ్ విజయ్‌తో భేటీ కావడం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది.

2

## జులై 1 నుంచి 11
# శాతం ఫిట్‌మెంట్..

### ఆర్టీసీ ఉద్యోగులకు పొన్నం ప్రభాకర్ శుభవార్త




2

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు(గురువారం) టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

## ఆనాడు నా మదిలో పుట్టిన ఆలోచనకు ఆచరణే
# నేటి వనమహోత్సవం: సీఎం రేవంత్ రెడ్డి



2

రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ ఎకో పార్కులో వనమహోత్సవం కార్యాక్రమా నికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టబోతు న్నారు. ఈ సందర్భంగా వనమహోత్సవం ప్రాధాన్యాన్ని రేవంత్ రెడ్డి సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలియజేశారు. మొక్కవోని పట్టుదలతో గత విధ్వంస సంఘటనల చెప్పుకొచ్చారు.



2

## టీఎంసీకి కోల్‌కతా హైకోర్టు షాక్.. రితబ్రత నియామకంపై స్టేకు నిరాకరణ

తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా తిరుగుబాటుచేసిన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై కోల్‌కతా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చేందుకు నిరాకరించింది.

## మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్
# దాడి.. విమాన సర్వీసులకు అంతరాయం

ఇంటర్నెట్ డెస్క్:



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరింత ఉధృతమవుతోంది. ఉక్రెయిన్ గురువారం వందలాది డ్రోన్లతో మాస్కోపై భారీ దాడి చేసింది. మాస్కోలోని కీలక చమురు శుద్ధి కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడి కారణంగా మాస్కోలోని ప్రధాన విమానాశ్రయాలు మూతపడ్డాయి. విమాన రాకపోకలు నిలిచిపోయాయి. .మాస్కోలోని కపోట్న్యా ఆయిల్ రిఫైనరీపై ఉక్రెయిన్ వందలాది డ్రోన్లతో దాడి చేసింది. దాడి అనంతరం భారీ మంటలు చెలరేగాయి. నల్లటి పొగ నగరమంతా వ్యాపించింది. ఇది వారం వ్యవధిలో కపోట్న్యా రిఫైనరీపై జరిగిన రెండో దాడి కావడం గమనార్హం. దాడి నేపథ్యంలో మాస్కోలోని షెరెమెత్యేవో, వ్నుకోవో, జూకోవ్‌స్కీ సహా పలువురు అంతర్జాతీయ విమానాశ్రయాలను మూసివేశారు. వందలాది విమానాలు నిలిచిపోవడంతో, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు

## 'ఈ-క్యాబినెట్' నిర్వహణకు
# మంత్రివర్గం ఆమోదం

2



రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలను ఇక నుంచి 'ఈ-క్యాబినెట్' విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణ డిజిటల్ కేబినెట్ నిర్వహణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ట్యాబ్‌లను అందజేశారు. అమలు తీరును పరిశీలించారు. అందుబాటులో ఉంటాయి.



2

## హైదరాబాద్ లో ఆంధ్రా కళాకారుల విగ్రహాలు ఎందుకు?:

# ఉద్ధవ్ సేన పార్టీ ఎంపీలకు విప్ జారీ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

మహారాష్ట్రలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఉద్ధవ్ సేనలో చీలిక తప్పదన్న వార్తల నడుమ పార్టీ నాయకత్వం తాజాగా ఎంపీలకు త్రీ లైన్ విప్ జారీ చేసింది. ఢిల్లీలో నేడు జరగనున్న పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ఎంపీలు హాజరు కావాలని నిర్దేశించింది. 'పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశాము. విప్ జారీ చేశాము. ఈ విషయంలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు కూడా లేఖ రాశాము. ఎంపీల మధ్య చీలికలు తేవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని స్పష్టం చేశాము' అని పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ తెలిపారు.జాతీయ మీడియా కథనాల ప్రకారం, పార్టీకి చెందిన మొత్తం ఎంపీల్లో మూడింట రెండు వంతుల మంది మద్దతు కూడగట్టేందుకు రెబల్ వర్గం ప్రయత్నాలు చేస్తోంది. పూర్తి మద్దతు ఖరారయ్యాక లోక్‌సభ స్పీకర్‌ను కలవనున్నట్టు తెలుస్తోంది. 'ఇందుకు ఒక ప్రొసీజర్ ఉంటుంది. ప్రధాన పార్టీ నుంచి తప్పుకుని ప్రత్యేక బ్లాక్‌గా ఏర్పడే ఎంపీలు అందరూ తమ సంతకాలతో కూడిన లేఖను స్పీకర్‌కు సమర్పించాల్సి ఉంటుంది. ఇవన్నీ రికార్డు అవుతాయి. ప్రధాన పార్టీ అభిప్రాయాలను కూడా స్పీకర్ ఈ సందర్భంగా స్వీకరిస్తారు' అని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# డీఎంకేకు మరో షాక్.! టీవీకే వైపు ఎండీఎంకే.?

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు రాజకీయాల్లో మరో కొత్త అంశం తెరపైకి వచ్చింది. డీఎంకేకు చిరకాల మిత్రపక్షమైన మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కళగం(ఎండీఎంకే) అధికార తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో జట్టుకట్టనుందా? అనే చర్చ ఆ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైకో.. సీఎం జోసెఫ్ విజయ్‌తో భేటీ కావడం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. కాగా.. ఇటీవలే వైకో కుమారుడు, ఎండీఎంకే ఎంపీ దుర్రై వైకో కూడా విజయ్‌తో సమావేశమైన సంగతి తెలిసిందే.కాగా.. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమిలో ఎండీఎంకే పోటీచేసి రెండు స్థానాలను కైవసం చేసుకుంది. ఆ పార్టీ సాధారణ మండలి సమావేశం ఈ నెలాఖరులో జరగనుంది. పార్టీ భవిష్యత్తు రాజకీయ దిశగా ఆ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అయితే.. టీవీకే నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వంపై జరిగిన విశ్వాస పరీక్షలో ఎండీఎంకే తటస్థంగా వ్యవహరించింది. డీఎంకేతో కలిసి పనిచేసిన పలువురు మాజీ మిత్రపక్షాలు ఇప్పటికే టీవీకే ప్రభుత్వానికి మద్దతిస్తున్నాయి. కాంగ్రెస్, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీలు అధికార వ్యవస్థలో భాగస్వాములయ్యాయి. మరోవైపు సీపీఐ, సీపీఎం పార్టీలు విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి బయట నుంచే మద్దతు తెలుపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎండీఎంకే వైఖరి మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.అయితే.. ఈ ఊహాగానాలపై వైకో అప్రమత్తంగా వ్యవహస్తున్నట్టు తెలుస్తోంది. పార్టీ భవిష్యత్తు రాజకీయ నిర్ణయాలను సాధారణ మండలి ఆధ్వర్యంలోనే తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సీఎం విజయ్‌తో సమావేశం పూర్తిగా ప్రజా సమస్యలపైనే జరిగిందని పేర్కొన్నారు. తూత్తుకుడిలో వేదాంత గ్రూప్‌నకు అనుబంధంగా మరో రాగి పరిశ్రమ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అలాంటి ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని కోరానని వెల్లడించారు.

# టీఎంసీకి కోల్‌కతా హైకోర్టు షాక్.. రితబ్రత నియామకంపై స్టేకు నిరాకరణ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా తిరుగుబాటుచేసిన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై కోల్‌కతా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చేందుకు నిరాకరించింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ కృష్ణారావు నేతృత్వంలోని ధర్మాసనం.. తదుపరి విచారణ జరిపేంత వరకు స్పీకర్ నిర్ణయం అమలులో ఉంటుందని స్పష్టం చేసింది.ఈ పిటిషన్ తదుపరి విచారణకు ముందే అఫిడవిట్ల మార్పిడిని పూర్తి చేయాలని ఇరు పక్షాలను ఆదేశించింది న్యాయస్థానం. ప్రతివాదులు మూడు వారాల్లోగా తమ వ్యతిరేక అఫిడవిట్‌ను దాఖలు చేయాలని, దానిపై మరో పక్షం వారు రెండు వారాల్లోగా స్పందించాలని గడువు విధించింది. ఈ విషయంపై తదుపరి విచారణ జులై 28కి వాయిదా వేసింది. దీంతో ఈ కేసు ఫలితం వెలువడే వరకు రితబ్రత బెనర్జీ గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతగా కొనసాగనున్నారు.కాగా.. టీఎంసీ నుంచి బహిష్కృతమైన రితబ్రత బెనర్జీ.. ఆ పార్టీకి వ్యతిరేకంగా తిరుగుబాటు ఎమ్మెల్యేలకు న్యాయకత్వం వహిస్తున్నారు. దీంతో బెంగాల్ రాజకీయ సంక్షోభంలో వివాదం రాజుకుంది. తమకు 58 మంది టీఎంసీ ఎమ్మెల్యేల మద్దతుందని పేర్కొంటూ, ఆమె మేనల్లుడైన అభిషేక్ బెనర్జీకి వ్యతిరేకంగా ఓ చీలిక వర్గాన్ని ఏర్పాటు చేశారు రితబ్రత. అయితే.. తిరుగుబాటు వర్గం వాదనను అంగీకరిస్తూ రితబ్రతను ప్రతిపక్ష నాయకుడిగా ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రతీంద్ర బోస్ నియమించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. స్పీకర్ నిర్ణయం అధికారికంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీని పక్కనపెట్టిందని, శాసనసభ పార్టీల గుర్తింపును నియంత్రించే రాజ్యాంగ నిబంధనల్ని ఉల్లంఘించిందని వాదిస్తూ.. దీదీ వర్గం కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్..

## ఆర్టీసీ ఉద్యోగులకు పొన్నం ప్రభాకర్ శుభవార్త

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు(గురువారం) టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మీ పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్‌ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు.పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# రైతు భరోసా నిధుల విడుదలకు ముహూర్తం ఫిక్స్

## వరుసగా తొమ్మిది రోజుల పాటు నిధుల జమ కేబినెట్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాదా అన్వేషనేత్రం ప్రతినిధి

జూన్ 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ఈ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేయనుంది. జూన్ 30వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో ఈ రైతు భరోసా నిధులను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు (ఖరీఫ్, రబీ) విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు.మరో వైపు 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం కింద నిధులను కేంద్రం జూన్ 20వ తేదీన విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దాంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి.

# ఆనాడు నా మదిలో పుట్టిన ఆలోచనకు ఆచరణే నేటి వనమహోత్సవం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ ఎకో పార్కులో వనమహోత్సవం కార్యాక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ సందర్భంగా వనమహోత్సవం ప్రాధాన్యాన్ని రేవంత్ రెడ్డి సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలియజేశారు. మొక్కవోని పట్టుదలతో గత విధ్వంస సంఘటనల జ్ఞాపకాల నుంచి తీసుకున్న సంకల్పానికి ఫలితమని చెప్పుకొచ్చారు.

**పర్యావరణహితంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే యజ్ఞం: రేవంత్ రెడ్డి**

'ఈరోజు గుర్రంగూడలో ప్రారంభించే వనమహోత్సవానికి ఒక ప్రాధాన్యం ఉంది. ఇది కేవలం మొక్కుబడి కార్యక్రమం కాదు. 'మొక్క'వోని పట్టుదలతో నిన్నటి విధ్వంస సంఘటనల జ్ఞాపకాల నుంచి తీసుకున్న సంకల్పానికి ఫలితం. చెరువుల కబ్జా, అటవీ భూములపై పంజా.. ఫలితంగా చినుకు పడితే హైదరాబాద్ అతలాకుతలం... ఇదీ గత పాలనా దృశ్యం. చెరువుల పరిరక్షణ, నాలాల పునరుద్ధరణ, అటవీ భూములపై న్యాయస్థానాల్లో కొట్లాడి విజయం సాధించి, పర్యావరణహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే యజ్ఞం.. ఇది నేటి పాలన దృశ్యం. 2021లో ఇదే గుర్రంగూడలో వరదల సమయంలో మల్కాజ్‌గిరి ఎంపీగా పర్యటించినప్పుడు నా మదిలో కలిగిన ఆవేదన నుంచి పుట్టిన ఆలోచనకు ఆచరణ ఈనాటి గుర్రంగూడ అటవీ భూమిలో జరిగే వనమహోత్సవం. ప్రజాప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన అనంతరం కబ్జాదారులపై న్యాయపోరాటం చేసి, అటవీ భూములను రక్షించి, నగరాన్ని వనంలో జనం జీవించే ప్రాంతంగా తీర్చిదిద్దే మా ప్రయత్నానికి ఈరోజు నిర్వహించే గుర్రంగూడ వనమహోత్సవం ఒక ఉదాహరణ' అంటూ ఎక్స్‌లో రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.

# 'ఈ-క్యాబినెట్' నిర్వహణకు మంత్రివర్గం ఆమోదం

హైదరాబాద్,

: రాష్ట్ర మంత్రివర్గ సమావేశాలను ఇక నుంచి 'ఈ-క్యాబినెట్' విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణ డిజిటల్ కేబినెట్ నిర్వహణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిటల్ కేబినెట్ అమలు తీరును పరిశీలించారు.ఈ క్యాబినెట్ విధానంతో మంత్రివర్గ ఎజెండాలు, నోట్‌లు, నిర్ణయాలు, ఫైళ్లు పూర్తిగా డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటాయి. వాటిని సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు ట్యాబ్, కంప్యూటర్ ద్వారా చూసుకునేందుకు అవకాశం ఉంటుంది. అదే సమయంలో క్యాబినెట్ నిర్ణయాలు, ఎజెండాలను ఎక్కడి నుంచైనా, ఏ సమయంలోనైనా చూసుకోవచ్చు. ఇందుకోసం మంత్రివర్గ సభ్యులకు ప్రత్యేక పాస్‌వర్డ్, లాగిన్ ఐడీని అందిస్తారు.దీంతో పత్రాల భద్రత, గోప్యత మరింత పెరుగుతుంది. 'ఈ-క్యాబినెట్' విధానం కోసం ప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వినియోగించనుంది. ఈ సాఫ్ట్‌వేర్ కోసం దాదాపు రూ.2కోట్ల వరకు ఖర్చవుతుందని రాష్ట్ర ఐటీ శాఖ అంచనావేసింది. ఇందులో భాగంగానే ఎన్ఐసీకి మొదటి విడతగా రూ.20లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చినట్టు తెలుస్తోంది.

# హైదరాబాద్ లో ఆంధ్రా కళాకారుల విగ్రహాలు ఎందుకు?: కవిత

హైదరాబాద్: తెలంగాణ మీద ఇంకా ఆంధ్రుల పెత్తనమే నడుస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. గద్దర్ కు సినిమా రంగానికి సంబంధం లేదని అన్నారు. ఎపి సిఎం డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పై కవిత విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఆంధ్రా కళాకారుల విగ్రహాలు హైదరాబాద్ లో ఎందుకు? అని సెక్రటరేరియట్ ముందు దివంగత ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ విగ్రహం ఎందుకు? అని కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే పవన్ కల్యాణ్ మీద దేశ ద్రోహం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ కు తలకాయ లేదని, వేర్పాటు వాదం అంటూ తెలంగాణను అవమానిస్తున్నారని కవిత మండిపడ్డారు.

# ఒడిశాలో తెలంగాణ ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్




హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

గంజాయి సరఫరా చేస్తున్న ముఠాలపై తెలంగాణ ఈగల్ ఫోర్స్ ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో 500 కెజిల గంజాయిని స్వాధీనం చేసుకుంది. రాష్ట్రంలో దొరికిన ముఠాల లింక్ ఆధారంగా ఒడిశా వెళ్లిన ఈగల్ ఫోర్స్ టీమ్.. బిలిమెల నుంచి జయపూర్ వరకు 80 కిలోమీటర్లు వెంబడించి గంజాయి తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుంది. పోలీసులు వెంబడించడంతో బొలెరో వాహనాన్న వదిలేస పారిపోయాడు. వాహనంలో వివిధ ప్యాకెట్లుగా ఉన్న 500 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనం ఒడిశాలోని గాంధీనగర్ వాసి అమీర్ అలీఖాన్ పేరుతో ఉన్నట్లు గుర్తించారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది: జీవన్ రెడ్డి

హైదరాబాద్:



ధాన్యం తరుగు పేరిట కాంగ్రెస్ వెయ్యికోట్లు దోచుకున్నారని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి ఆరోపించారు. ఎల్ నినో ప్రభావం ఉందని ఒకవైపు చెప్తున్నారు.. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేవలం 7 రకాల వెరైటీలను మాత్రమే సాగు చేయాలని ప్రభుత్వం చెబుతుందని, దిగుబడి లేని పంటను సాగు చేయాలని రైతులను ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం చెప్తున్న 7 రకాల వెరైటీలు కేవలం 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, రైతులకు లాభసాటి అయ్యేలా ప్రభుత్వం చూడాలని జీవన్ రెడ్డి సూచించారు.

# మర్రిగూడలో పాత్రికేయుడు రఘుమయ్య కుమారుడి వివాహం ఘనంగా





**నల్లగొండ, జూన్ 18 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

మర్రిగూడ మండలానికి చెందిన టీయూడబ్ల్యూజే సభ్యుడు, ప్రజాపక్షం విలేకరి రఘుమయ్య కుమారుడి వివాహం గురువారం వైభవంగా జరిగింది. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పాత్రికేయులు, టీయూడబ్ల్యూజే నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్‌రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, ప్రజాపక్షం మేనేజర్ మదన్, జిల్లా ప్రతినిధి జిల్లా యాదగిరి, దశరథతో పాటు వివిధ మండలాలకు చెందిన పాత్రికేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. వివాహ ఏర్పాట్లను అభినందిస్తూ రఘుమయ్య కుటుంబ సభ్యులకు శుభాభినందనలు తెలిపారు. బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ వేడుకకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మీడియా ప్రతినిధుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



**నల్లగొండ, జూన్ 18 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నల్లగొండ మండలం జి. చెన్నారం గ్రామానికి చెందిన పగిళ్ల జానయ్య--అలివేలు దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం గురువారం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య హాజరై ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫరక్, జి. చెన్నారం మాజీ సర్పంచ్ ఉప్పునూతల వెంకన్న యాదవ్, జిల్లపల్లి వెంకన్న, సత్తయ్య, జిల్లపల్లి శ్రీను, సైదులు, గిరి, మైసయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ సభ్యులుగా గోపారపు రాజు నియామకం

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :18 (అన్వేషణేత్రం):**

సూర్యాపేట కు చెందిన గోపారపు రాజు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యులుగా నియామక మయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ సంఘ కార్యాలయం లో నియామక పత్రం అందుకున్నారు. వీరు గత కొన్ని సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్, వాసవి సేవా కేంద్రం ప్రధాన కార్యదర్శి ఉప్పల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి -- జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**నల్లగొండ,జూన్ 18 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**





ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఔట్‌డోర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 6 గంటలకు జరిగే యోగా దినోత్సవ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికారులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. యోగా దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, ఆయుష్ వైద్యులు బుష్రా, రుచిత, డీపీఎం కళ్యాణ్, యోగా గురువులు శ్యాంసుందర్, కరుణాకర్, రాపోలు వెంకటేశ్వర్లు, సింగం ప్రవీణ్ కుమార్, శివ, మంజునాథ్, జ్యోతి, బజరంగ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖబ్జాకోరులను వదిలే ప్రసక్తే లేదు

## తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్





**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 19( అన్వేషనేత్రం ):**

సూర్యాపేట పట్టణంలో నేషనల్ హైవే పక్కన 10 ఏళ్ల క్రితం నిర్మాణమై ఉన్న వివి ఎంక్లేవ్ అనే గేటెడ్ కమ్యూనిటీలో కమ్యూనిటీ కోసం వదిలిపెట్టిన స్థలాన్ని అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఒక ఉన్నత వర్గానికి చెందిన వారు ఖ బ్జా పెడితే వారికి అధికార పార్టీ నాయకుడు అండగా నిలిచాడని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆరోపించారు. గురువారం వి వి ఎంక్లేవ్ లో ఆక్రమణకు గురైన స్థలంలో జరుగుతున్న నిర్మాణం వద్ద ఈ కబ్జా బాగోతాన్ని వివరించే ప్రయత్నం చేశారు. వివి ఎంక్లేవ్ దాదాపు పది ఎకరాల విస్తీర్ణంలో ఉంది చట్ట ప్రకారం ఒక ఎకరం పైగా భూమి పార్కు కోసం వదిలిపెట్టాలి. గతంలో పార్కు కోసం ఈ స్థలాన్ని వదిలారు అందులో 700 గజాల స్థలాన్ని వివి ఎన్క్లేవ్ నిర్మించిన బిల్డర్ ఈ భూమిని అమితే మరొక రెడ్డి కొనుగోలు చేశారు. మున్సిపాలిటీ వారు మొత్తం భూమి ఎంత ప్రభుత్వానికి బిల్డర్ అప్ప చెప్పవలసినది ఎంత అని అనేక మార్లు అడిగిన సమా దానాన్ని దాటవేస్తూ కబ్జాకోరులకు అండగా నిలబడ్డారు. కాపాడవలసిన అధికారులు నోరు మూసుకు కూర్చున్నారు అధికారానికి భయపడ్డారా లేక ఆమ్యామ్యాలు అందుకున్నారా అర్థం కాలేదు ఇప్పటికి అక్కడ పార్కు కోసం 27 కుంటల లోపు స్థలం మాత్రమే ఉంది గతంలో ఇప్పుడు ఆక్రమణకు గురైన స్థలంలో ఆనాటి మంత్రి జగదీశ్ రెడ్డి ఆట స్థలం కోసం 15 లక్షల రూపాయలు కేటాయించారు అదే స్థలంలో ఈ కమ్యూనిటీ నిధుల నుండి 50 వేల రూపాయలు ఖర్చు చేసి ఇప్పుడు ఆక్రమించుకున్న సదరు రెడ్డి అక్కడ షటిల్ బ్యాట్ మెంట్ కోర్టు నిర్మించారు. అడిగే వారు లేరని అడిగినా ఏమీ పీకలేరని అహంకారంతో ఈ స్థలాన్ని ఆక్రమించుకున్నారని స్థానికులు వాపోతున్నారు. తమకు రావలసిన భూమిని తమకే ఇప్పించాలని బిల్డర్ రాజకీయ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని తమ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని స్థానికులు అందించిన సమాచారంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ శుక్రవారం రోజు ఆక్రమణ ప్రదేశాన్ని చూశారు. బాధితులకు అండగా ఉంటామని ఆక్రమణదారుల అంతు చూస్తామని ఆయన హెచ్చరించారు బాధితులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని పెత్తనం పేరుతో చట్టాలను ఉల్లంఘించి ఆక్రమణకు పాల్పడుతున్న వారిని వదిలే ప్రసక్తి లేదని ఆయన స్పష్టంగా ప్రకటించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మామిడి శోభన్, జిల్లా యువజన అధ్యక్షుడు కోలా కరుణాకర్, లింగాల సైదులు, సూపర్ సైదులు, నేలచర్ల మధు, దీపమల, రంప శ్రీదేవి, కుంభం వెంకన్న, మధు, రఘు, శేఖర్, విజయ్, గౌస్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.







ఎల్బీనగర్ నియోజకవర్గంలో వనమహోత్సవం మరియు ఎకో పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ఘనస్వాగతం పలికిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి గారు.
కార్యక్రమం అనంతరం హరితవనం స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రత్యేక చిత్రపటాన్ని వారికి అందజేశారు.




# రంగారెడ్డి జిల్లాలో రూ.87 కోట్ల రహదారి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

**పాల్గొననున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , కేంద్ర మంత్రి +. కిషన్ రెడ్డి**

**నల్లగొండ, జూన్ 18 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**




రంగారెడ్డి జిల్లాలో రేపు (శుక్రవారం) పలు రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి . కిషన్ రెడ్డి కూడా హాజరవుతారు.
మహేశ్వరం, ఇబ్రాహీంపట్నం నియోజకవర్గాల పరిధిలో సుమారు రూ. 87 కోట్ల విలువైన సెంట్రల్ రోడ్ ఫండ్ (సిఆర్ ఎఫ్ ) పనులు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి ఈ కార్యక్రమాలు జరుగుతాయి.
పనుల వివరాలు
1. కందుకూరు మండలం -- లేమూరు గ్రామం
లేమూరు--శ్రీశైలం హైవే--తిమ్మాపూర్ (అగర్మియాగూడ మీదుగా) మార్గంలో 14 కి.మీ డబుల్ లేన్ రహదారి నిర్మాణానికి రూ. 38 కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేయనున్నారు.
2. బేగంపేట గ్రామం
బేగంపేట--ఎలిమినేడు (మాదాపూర్ మీదుగా) మార్గంలో 6.2 కి.మీ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 17 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభం కానున్నాయి.
3. తిమ్మాపూర్ గ్రామం
(ఆర్ సి ఐ )గేట్ నుంచి మీర్ ఖాన్ పేట్ వరకు (రావిర్యాల, కొంగరకలాన్, తిమ్మాపూర్, మాదాపూర్, గుమ్మడవల్లి, ఆకుల మైలారం మీదుగా) 22 కి.మీ రహదారి పనులు రూ. 30 కోట్ల వ్యయంతో పూర్తిచేసి ప్రారంభించనున్నారు.

# నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొంటారు.



కార్యక్రమాల వివరాలు:
09:00 గావీ -- నకిరేకల్‌లో వనమహోత్సవం కార్యక్రమం.
09:30 గావీ -- కేతేపల్లి మండల కేంద్రంలో వనమహోత్సవం కార్యక్రమం.
10:00 గావీ -- కట్టంగూర్‌లో వనమహోత్సవం కార్యక్రమం.
10:15 గావీ -- కట్టంగూర్‌లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం.
10:30 గావీ -- కట్టంగూర్ మండలం ముత్యాలమ్మగూడెం గ్రామంలో సౌత్ ఇండియన్ ఫిల్టర్ కాఫీ షాప్ ప్రారంభోత్సవం.
10:45 గావీ -- నార్కట్‌పల్లి మండలంలో వనమహోత్సవం కార్యక్రమం.
11:15 గావీ -- చిట్యాల మండలం నేరేడ గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమం.
11:30 గావీ -- చిట్యాల మున్సిపాలిటీలో ఆస్పిరేషన్ టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన మరియు వనమహోత్సవం కార్యక్రమం.
11:45 గావీ -- రామన్నపేట మండల కేంద్రంలో వనమహోత్సవం కార్యక్రమం.
12:00 గావీ -- రామన్నపేట మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం.
కావున ఆయా మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయగలరు. ఇట్లు,
మాదాసు నరసింహ
వీరన్న యువసేన అధ్యక్షులు

# ఐఐటీ లో ర్యాంక్ సాధించిన పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన మంత్రి కోమటిరెడ్డి..



రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు
నార్కట్పల్లి మండలం ఔరవాణి గ్రామనికి చెందిన శివరాత్రి వెంకన్న-జ్యోతి గార్ల కూతురు పూజకి ×× లో స్టేట్ 1ర్ ర్యాంక్ వచ్చిన సందర్భంగా వారికీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు రూ. 50,000 వేలు అందజేశారు..

అదేవిధంగా పూజకి కారాగ్ పూర్ ×× కాలేజ్ లో 4 సంవత్సరాలు కాలేజ్ ఫిజ్ ఇస్తానని మంత్రి హామీ ఇవ్వడంతో ఆ కుటుంబంలో సంతోషం వెల్లువిరిసింది..



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# శాంతిసుమాలు విరబూయాలి



**ఇదిగో శాంతి, అదిగో శాంతి అంటూ గత కొన్ని రోజులుగా ఇరాన్‌తో ఒప్పందంపై పూటకో మాట, రోజుకో ప్రకటన చేస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొత్తానికి బతిమాలి, బెదిరించి, ఒకింత ఆగ్రహించి ఇరాన్‌ను దారికి తీసుకురాగలిగారు. అయితే, ఈ ఒప్పందం నమ్మదగినదేనా అంటే.. ఏమో చెప్పలేం. శాంతి ఒప్పందం కుదిరిన వెంటనే అభినందనలతో ముంచెత్తిన అనేక ప్రపంచ దేశాలదీ ఇదే పరిస్థితి. అంతెందుకు, అమెరికాతో ఒప్పందానికి సరేనన్న ఇరాన్ సైతం అమెరికా అధ్యక్షుడి మాటలకు విశ్వసనీయత లేదని, చివరివరకూ ఆయన మాటలను నమ్మలేమని ముక్తాయించడం గమనార్హం. అందుకే కాబోలు, ఒప్పందాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా అమెరికాదేనంటూ తను చేతులు దులుపుకుంది. మూడున్నర నెలలుగా సాగుతున్న యుద్ధానికి తెరపడిందన్న ఆనందం ఎంతకాలం నిలుస్తుందో ఇప్పటికిప్పుడే ఎవరూ చెప్పలేని పరిస్థితి.**

తాత్కాలిక కాల్పుల విరమణ అమలులో ఉన్న సమయంలోనూ ఇరాన్‌పై పలుమార్లు దాడులకు తెగబడిన ఘన చరిత్ర అమెరికా, ఇజ్రాయెల్ లది. ప్రపంచ దేశాలపై పెద్దన్న పెత్తనం చెలాయించే అమెరికా మాటంటే నిన్నమొన్నటి వరకూ అనేక దేశాలకు వేదవాక్కు. స్వీయ ప్రయోజనాలకోసం పాకులాడినా, అది చాపకింద నీరులా తెలిసీ తెలియనట్లు ఉండేది. కానీ, ట్రంప్ మహాశయుడు రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత అమెరికా పరువు నడిబజారుకు ఎక్కింది. ఎప్పుడు ఏం మాట్లాడతారో, ఎప్పుడు ఏ వైఖరి అవలంబిస్తారో ఆయనకే తెలియదు. కాబట్టి, శాంతి ఒప్పందం కుదిరిందంటున్నా నమ్మలేని పరిస్థితి నెలకొంది. స్విట్జర్లాండ్‌లో శాంతి ఒప్పందంపై సంతకాలు చేయడమే తరువాయి, కథ సుఖాంతం అయినట్లేనని అమెరికా నమ్మబలుకుతున్నా, ఇటు ఇరాన్, అటు ఇజ్రాయెల్ సన్నాయి నొక్కులు నొక్కుతూనే ఉన్నాయి. టోల్ లేకుండానే నౌకలు సజావుగా రాకపోకలు జరపవచ్చనీ అమెరికా చెబుతున్నా, ట్రాన్సిట్ టోల్ ఫీజు లేకపోయినా నావిగేషన్ సర్వీసులు, ఇతరత్రా సముద్రయాన చార్జీలు వసూలు చేస్తామని ఇరాన్ స్పష్టం చేస్తోంది. అలాగే అమెరికా స్తంభింపజేసిన 12 బిలియన్ డాలర్ల విడుదలకు మార్గం సుగమమైందని ఇరాన్ చెబుతుంటే, అలాంటిదేమీ లేదని అమెరికా అంటోంది. మరోవైపు ఈ శాంతి ఒప్పందంతో తనకు సంబంధం లేదనీ, లెబనాన్‌పై దాడులు కొనసాగుతాయనీ ఇజ్రాయెల్ తెగేసి చెబుతోంది. అదే జరిగితే, ఒప్పందానికి తాము ఒప్పుకోబోమని ఇరాన్ స్పష్టం చేస్తోంది. మిత్రదేశాన్ని దారికి తెచ్చుకోకుండా, కీలకమైన అంశాలపై స్పష్టత లేకుండా శాంతి ఒప్పందంపై అమెరికా చూపిస్తున్న ఆత్రుత లేడికి లేచిందే పరుగన్న సామెతను గుర్తుచేస్తోంది. అమెరికా– ఇజ్రాయెల్ మిత్రద్వయం ఇరాన్‌పై కయ్యానికి కాలుదువ్వడానికి అసలు కారణమైన యురేనియం నిల్వల అప్పగింత అంశం తాజా ఒప్పందంలో ప్రస్తావన పూర్వకంగానైనా లేకపోవడం. అదేమంటే, తర్వాత జరిగే చర్చల్లో దీనిపై పట్టుబడతామంటూ అమెరికా చెప్పడం హాస్యాస్పదం. ఇరాన్ తో యుద్ధం కారణంగా అమెరికాకు 11 లక్షల కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు, పెట్రోల్, డీజిల్ ఖర్చుల రూపేణా ప్రతి కుటుంబంపై 447 డాలర్ల మేరకు అదనపు భారం పడినట్లు అంచనా. ఇకపై యుద్ధం కొనసాగితే కలిగే నష్టాలు తలకు మించిన భారంగా పరిణమించడంతోపాటు ఇంటాబయటా చీవాట్లు తప్పవన్న విషయం గ్రహించిన ట్రంప్ ఒప్పందానికి ఆరాటపడుతున్నారు. మూడున్నర నెలల క్రితం మొదలైన అమెరికా, ఇజ్రాయెల్– ఇరాన్ యుద్ధం ప్రపంచ దేశాలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టింది. మరిన్ని కనుగొనండి ప్రకటనల సేవ ఆధ్యాత్మికం సేవ లైఫ్ స్టైల్ సేవ–శ్రీంశీ =ఘుఽ – అద్దెలకు అందని భాగ్యనగరం అనేక దేశాలలో ద్రవ్యోల్బణం మితిమీరి నిత్యావసర వస్తువులు సైతం అందని ద్రాక్షగా మారాయి. పశ్చిమాసియానుంచి చమురుతోపాటు వివిధ దేశాలకు భారీయెత్తున దిగుమతి అయ్యే ఎరువులకూ కటకట ఏర్పడింది. ఫలితంగా అనేక దేశాలలో వ్యవసాయం కుంటుపడి, ఆహార భద్రతకు ముప్పు ఏర్పడుతోంది. ఈ యుద్ధం కారణంగా దాదాపు మూడు కోట్లమంది పేదరికం అంచుకు చేరినట్లు ఐక్యరాజ్య సమితికి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ ఇప్పటికే అంచనా కట్టింది. ఈ నేపథ్యంలో యుద్ధ విరమణ కోసం ప్రపంచ దేశాలన్నీ కళ్లలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నాయి. అందరూ కోరుకుంటున్న విధంగా అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ ఈ ఒప్పందానికి కట్టుబడి ఉండాలనీ, పశ్చిమాసియాలో శాంతి సుమాలు విరబూయాలని ఆశిద్దాం.

# అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

## చైనా జిడిపి పెరగొచ్చు

## ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025–26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026–27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025–26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026–27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది. ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025–26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

## అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే


## 50 శాతం సుంకాలు చాలా భారమే

## నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

**భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్ట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.**

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

# బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

అన్వేషనేత్రం

# రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో ఫీజుల నియంత్రణపై కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి

## విద్యావ్యవస్థలో ఫీజుల మోత తల్లిదండ్రులపై పెనుబారం తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్

సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 18 (అన్వేషనేత్రం): తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రైవేటు పాఠశాలలో వారి పిల్లలను చదివేయాలంటే విద్యను ఒక వ్యాపార రంగంగా చూస్తూ స్కూలు యాజమాన్యాలు తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద ప్రజలపై పెనుబారం మోపే విధంగా చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆరోపించారు. రాష్ట్రంలో విద్యా హక్కు చట్టం (ఌజు)ను కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చినప్పటికీ, రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలో ఉండి కూడా చట్టాన్ని సమర్థంగా అమలు చేయకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. గురువారం సూర్యాపేటలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం రిజర్వేషన్ కల్పించాలని విద్యా హక్కు చట్టం స్పష్టంగా పేర్కొంటుందని తెలిపారు. సంపన్నులు, నిరుపేదలు అనే తేడా లేకుండా అందరికీ నాణ్యమైన విద్య అందించడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అయితే అనేక ప్రైవేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయడం లేదని, దీంతో పేద విద్యార్థులు ఫీజుల భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేటలో సుమారు




75 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నట్లు గుర్తించామని, అవి అధిక ఫీజులు వసూలు చేస్తే తెలంగాణ రాజ్యాధికార పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. పేద విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు చట్టబద్ధంగా లభించాల్సిన రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సూర్యాపేటలోని కొన్ని పాఠశాలలు అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు పార్టీ దృష్టికి వచ్చిందని, అలాంటి యాజమాన్యాలపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తమ విద్యార్థి విభాగం తల్లిదండ్రులకు అందుబాటులో ఉండి, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, విద్యార్థి విభాగం అధ్యక్షుడు మామిడి శోభన్, జిల్లా యువజన అధ్యక్షుడు కోలా కరుణాకర్, లింగాల సైదులు, సూపర్ సైదులు, నేలచర్ల మధు, దీపమల, రంప శ్రీదేవి, కుంభం వెంకన్న, మధు, రఘు, శేఖర్, విజయ్, గౌస్ బాయ్ పాల్గొన్నారు.

# వనమహోత్సవాన్ని విజయవంతం చేద్దాం: కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ, జూన్ 18 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):

వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది 57.70 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుంచి వనమహోత్సవం ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి కుటుంబం కనీసం ఆరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పార్కులు, రహదారుల వెంట, ఇళ్ల ఆవరణల్లో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలను పచ్చదనంతో నింపేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. లతీఫ్‌సాబ్ గుట్టపై అనుకూల జాతుల మొక్కల పెంపకానికి అటవీ శాఖ కార్యాచరణ రూపొందిస్తోందని తెలిపారు. ఈ ఏడాది కార్పొరేషన్ ఆధ్వర్యంలో 1.65 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. మొక్కలు మానవ మనుగడకు ఆధారమని పేర్కొంటూ, మహిళలు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. గత ఏడాది జిల్లాలో లక్ష్యంలో








90 శాతం సాధించామని, ఈసారి పూర్తి స్థాయిలో లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణాల విస్తరణతో పచ్చదనం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నీరు, ఆహారం కలుషితం కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. గుట్ట ప్రాంతాల్లోనూ విస్తృతంగా మొక్కలు నాటాలని, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి పెంచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, అటవీశాఖ జిల్లా అధికారి రాజశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై శేఖర్ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్సిస్‌తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి అరుదైన శస్త్రచికిత్స

## ప్రాణాపాయ స్థితి నుంచి సురక్షితంగా బయటపడ్డ రోగి

నల్లగొండ, జూన్ 18 ( అన్వేషనేత్రం ప్రతినిధి) :

తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్ కారణంగా ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఓ రోగికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అరుదైన అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడారు. నల్గొండ జిల్లా చిట్యాలకు చెందిన 55 ఏళ్ల ఉయ్యాల నర్సింహకు కొద్ది రోజులుగా కడుపు దిగువ భాగంలో తీవ్రమైన నొప్పి, వణుకులతో కూడిన జ్వరం, ఆకలి మందగించడం, మల విసర్జనలో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇతర ఆసుపత్రిలో అపెండిక్స్ శస్త్రచికిత్స అనంతరం పరిస్థితి మరింత విషమించడంతో యశోదా ఆసుపత్రికి తరలించారు.
పరీక్షలు, స్కానింగ్, ప్రయోగశాల నివేదికల ఆధారంగా రోగికి సెప్సిస్, బహుళ అవయవాల పనితీరు దెబ్బతినే పరిస్థితి (మాడ్స్), పేగు చీలిక, అపెండిక్యులర్ అబ్సెస్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే అత్యవసర శస్త్రచికిత్స చేపట్టారు.

అరుదైన శస్త్రచికిత్స

కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డా. వెంకటేష్ శ్రీపతి ఆధ్వర్యంలో రోగికి అత్యవసర ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ, రైట్ హేమికోలెక్టమీ, ఐలియో--ట్రాన్స్‌వర్స్ అనాస్టమోసిస్ శస్త్రచికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్సలో సీకమ్ భాగంలో పేగు చీలిక, సుమారు 150 మిల్లీలీటర్ల పుళ్లతో కూడిన ఇన్ఫెక్షన్ ద్రవం, పెద్దపేగు పలు భాగాల్లో తీవ్ర గాయాలు ఉన్నట్లు గుర్తించారు.

పరీక్షల్లో బయటపడిన అరుదైన కారణం

శస్త్రచికిత్స అనంతరం నిర్వహించిన హిస్టోపథాలజీ పరీక్షల్లో పేగు గోడ పూర్తిస్థాయిలో దెబ్బతినడం, పెరిటోనిటిస్, అమిబిక్ కొలైటిస్‌కు సంబంధించిన లక్షణాలు ఉన్నట్లు తేలింది. క్యాన్సర్‌కు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదని







వైద్యులు తెలిపారు.

ఐసీయూలో ప్రత్యేక పర్యవేక్షణ

శస్త్రచికిత్స అనంతరం రోగికి ఐసీయూలో ప్రత్యేక పర్యవేక్షణ కల్పించారు. యాంటీబయాటిక్స్, శిరామార్గ ద్రవాలు, మధుమేహం నియంత్రణకు ఇన్సులిన్, రక్తపోటు నియంత్రణ, పోషకాహార చికిత్స అందించారు. క్రమంగా ఆరోగ్యం మెరుగుపడటంతో రోగిని సాధారణ వార్డుకు తరలించి అనంతరం డిశ్చార్జ్ చేశారు.

వైద్యుల అభిప్రాయాలు

డా. వెంకటేష్ శ్రీపతి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు మాట్లాడుతూ,

"సెప్సిస్‌తో కూడిన సీకల్ పర్ఫొరేషన్ అత్యంత ప్రమాదకర పరిస్థితి. చికిత్స ఆలస్యం అయితే బహుళ అవయవాల వైఫల్యానికి దారి తీసే అవకాశం ఉంటుంది. సమయానికి శస్త్రచికిత్స చేయడం వల్లే రోగిని కాపాడగలిగాం" అని తెలిపారు.

డా. కలాధర్ ఎస్., సీనియర్ కన్సల్టెంట్, క్రిటికల్ కేర్ విభాగాధిపతి మాట్లాడుతూ,

"రోగి ఆసుపత్రికి చేరేసరికి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. నిరంతర ఐసీయూ పర్యవేక్షణ, సమన్వయంతో కూడిన చికిత్స వల్ల ఆరోగ్యం స్థిరపడింది" అని చెప్పారు.

డా. గుత్తా శశిధర్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ మాట్లాడుతూ,

"మధుమేహం, అధిక రక్తపోటు వంటి సమస్యలు చికిత్సను మరింత క్లిష్టతరం చేశాయి. వివిధ విభాగాల వైద్యుల సమిష్టి కృషితో రోగి పూర్తిగా కోలుకున్నాడు" అని వెల్లడించారు.

కేసు ప్రత్యేకత

సెప్సిస్, పేగు చీలికతో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరిన రోగి

చికిత్స ఆలస్యమైతే ప్రాణాపాయం తప్పని పరిస్థితి

క్లిష్టమైన జీర్ణాశయ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందం

హిస్టోపథాలజీ పరీక్షల్లో అమిబిక్ కొలైటిస్‌తో సంబంధం ఉన్న అరుదైన లక్షణాల గుర్తింపు

శస్త్రచికిత్స, క్రిటికల్ కేర్, ఫిజీషియన్, నెఫ్రాలజీ విభాగాల సమన్వయంతో రోగి కోలిక

యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందిస్తూ, అత్యాధునిక శస్త్రచికిత్స సౌకర్యాలు, అనుభవజ్ఞులైన నిపుణుల బృందం, 24 గంటల అత్యవసర వైద్య సేవల వల్లే ఇటువంటి క్లిష్ట పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని పేర్కొంది.

# ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల సొంతింటి కళ నెరవేరుతుంది

## పేదల మొహంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## అర్హులైన లబ్ధిదారుల ఇంటికి సంక్షేమ ఫలాలు చేర్చే బాధ్యత నాది

## గ్రామంలో ఇల్లు లేని వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## జులై చివరి నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :18 (అన్వేషనేత్రం):



ద్వారా గౌరవప్రదమైన జీవనం





ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు. బుధవారం చివ్వేంల మండలంలోని అక్కలదేవి గూడెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్ తో కలిసి మండవ నాగరాజు మౌనిక ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఎన్నోసంవత్సరాలుగా సొంతిల్లు లేక అద్దె ఇళ్లలో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఇప్పుడు ఇంద్రమ్మ ఇళ్ల పథకం అందుతోందన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక భద్రత, ఒక ఆత్మగౌరవం. ఆ గౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అందించేందుకు కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల మంజూరు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇళ్లు అందజేస్తూ సొంతింటి కలలను నిజం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సమాన ప్రాధాన్యతతో ఇళ్ల నిర్మాణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు మహిళల ఆర్థిక సాధికారత కోసం మహాలక్ష్మి పథకం, రైతులకు రైతు భరోసా, ఉచిత విద్యుత్, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, యువతకు ఉపాధి అవకాశాలు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి హామీని అమలు చేస్తున్నామని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని సర్వోత్తమ్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరగాని ఆంజనేయులు,ఉప సర్పంచ్ అనూష, గ్రామ కాంగ్రెస్ నాయకులు అమరగాని అబ్బులు, మండల కాంగ్రెస్ నాయకులు నంద్యాల సోమిరెడ్డి, పాచ్య నాయక్ తండా సర్పంచ్ సోమాని, గ్రామ కాంగ్రెస్ నాయకులు మిర్యాల గోవింద్ రెడ్డి, అమరగాని సావిత్రి నాగయ్య, మండల కాంగ్రెస్ నాయకులు బొప్పాని అనిల్, పొడిశెట్టి గురువయ్య, పుట్ట వెంకన్న, వేముల చిన్న, అమరగాని రాములు, అమరగాని ఎల్లయ్య, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఏలిమినేటి అభినయ్ నాయుడు, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పడిదల రవి, శాంతయ్య, ఆత్మకూర్(ఎస్) యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లెపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ యువతకు అంతర్జాతీయ విద్యా అవకాశాలపై చర్చ

## చిచెస్టర్ విశ్వవిద్యాలయ ప్రతినిధులతో మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక సమావేశం





చిచెస్టర్ యూనివర్సిటీలో కోచులకు ఇచ్చే శిక్షణ, క్రీడాకారులకు నైపుణ్యతపై అవగాహన, స్కిల్ డెవలప్మెంట్ వంటి అంశాలపై మంత్రి వాకిటి శ్రీహరి గారితో చర్చించారు. హైదరాబాద్, జూన్ 17: తెలంగాణ యువతకు ప్రపంచ స్థాయి విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ప్రతిష్టాత్మక చిచెస్టర్ విశ్వవిద్యాలయం ప్రతినిధులతో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామిక అభివృద్ధి, మత్స్య, క్రీడలు ఒ యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యా సహకారం, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, ఉన్నత విద్యా అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం మరియు చిచెస్టర్ విశ్వవిద్యాలయం మధ్య విద్యా, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పరస్పర సహకార అవకాశాలను పరిశీలించారు. రాష్ట్ర యువత అంతర్జాతీయ స్థాయి విద్యను అందిపుచ్చుకుని ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో పోటీపడేలా భాగస్వామ్య కార్యక్రమాలు రూపొందించాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రతినిధులు తమ విద్యా కార్యక్రమాలు, పరిశోధన అవకాశాలు, అంతర్జాతీయ విద్యార్థుల కోసం అమలు చేస్తున్న ప్రత్యేక పథకాలు, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాల గురించి వివరించారు. తెలంగాణ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య, గ్లోబల్ ఎక్స్‌పోజర్ కల్పించేందుకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి చిచెస్టర్ విశ్వవిద్యాలయ ప్రతినిధులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, చిచెస్టర్ విశ్వవిద్యాలయ ప్రతినిధి ఒలివియా మెక్‌లాగ్లిన్, సంబంధిత శాఖల అధికారులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులను కేంద్రీకృత టెండర్ విధానం నుంచి మినహాయించాలి..!

## రాష్ట్రమంత్రి కొండా సురేఖ

### చేనేత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి



శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేసిన మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు. వరంగల్ జిల్లా చేనేత సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 50కు పైగా చేనేత సహకార సంఘాలకు చెందిన సుమారు 5,000 మంది చేనేత కార్మికులు గత మూడు దశాబ్దాలుగా రాష్ట్ర వస్త్రోత్పత్తి రంగానికి వెన్నెముకగా నిలుస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యాసంస్థలు మరియు ఇతర ప్రభుత్వ విద్యాసంస్థలకు అవసరమైన బెడ్‌షీట్లు, కార్పెట్లు, యూనిఫాంలు తదితర వస్త్ర ఉత్పత్తులను నిరంతరంగా సరఫరా చేస్తూ వేలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ఉపాధి, సంక్షేమం మరియు చేనేత రంగ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, చేనేత ఉత్పత్తులను కేంద్రీకృత టెండర్ విధానం నుంచి మినహాయించాలని, వారి న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి రాష్ట్ర మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు వినతిపత్రం అందజేశారు. చేనేత ఉత్పత్తులను కేంద్రీకృత టెండర్ విధానం నుంచి మినహాయించడం ద్వారా వేలాది మంది చేనేత కార్మికుల ఉపాధిని పరిరక్షించవచ్చని మంత్రి
శ్రీమతి కొండా సురేఖ గారు ముఖ్యమంత్రివర్యులు
శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు.
మీ.. సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకు

# సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ నియామకం

**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :18 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ప్రకటించారు. బుధవారం సాయంత్రం వారి నివాసంలో జరిగిన కార్యక్రమంలో కమిటీ సభ్యులకు నియామక పత్రాలను బెలిదె శ్రీనివాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలను కచ్చితంగా అమలు చేస్తామని , అందుకోసం కమిటీ సభ్యులందరూ తమ వంతు సహకారాన్ని అందించాలని అన్నారు.



ఆర్యవైశ్య సంఘం నూతన పట్టణ కమిటీ
సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శిగా బిక్కుమళ్ల కృష్ణ, సహాయ కార్యదర్శి గా సోమ ప్రవీణ్, అదనపు కార్యదర్శి గా గుండా వెంకన్న ( సుమన్), పొలిటికల్ చైర్మన్ గా రాచకొండ శ్రీనివాస్ , మహిళా విభాగం అధ్యక్షురాలు గా మిట్టపల్లి శ్రీదేవి, మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా బెలిదె రాధ, గౌరవ సలహాదారులుగా వుప్పల సత్యనారాయణ, మిట్టపల్లి రమేష్, ఉపాధ్యక్షులు గా కుంచపర్తి రాజశేఖర్, దోగుపర్తి ప్రవీణ్ లకు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు నియామక పత్రాలను అందజేశారు.

# వన మహోత్సవం 2026 ను ప్రజా ఉద్యమంగా విజయవంతం చేద్దాంలి

1950 లో నాటి కాంగ్రెస్ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వన మహోత్సవం స్ఫూర్తితోనే తెలంగాణలో పచ్చదనం పెంపు కోసం 'వన మహోత్సవం' గత ఏడాది నాటిన మొక్కలలో 94 శాతం మనుగడ సాధించడం తెలంగాణ అటవీశాఖ నిబద్ధతకు నిదర్శనంఈ





ఏడాది వన మహోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యంవన మహోత్సవాన్ని పురస్కరించుకొని "ప్రతి నవజాత శిశువు పేరుతో ఒక మొక్క" నాటాలంటూ నాడు సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన పిలుపుకు విశేష స్పందనగుర్రంగూడ అటవీ ప్రాంతాన్ని 424 ఎకరాల 31 గుంటలతో రిజర్వ్ ఫారెస్ట్‌గా అభివృద్ధికి కార్యాచరణ
సుప్రీంకోర్టు తీర్పుతో 102 ఎకరాల అటవీ భూమి తిరిగి గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్ కు దక్కడం రాష్ట్ర సంపద పై ప్రజా ప్రభుత్వానికున్న బాధ్యతకు నిదర్శనంరూ. 35.5 కోట్లతో నేడు సీఎం రేవంత్ రెడ్డిగారు చేపట్టిన అభివృద్ధి పనులతో రాష్ట్ర అటవీ రంగం బలోపేతంహెచ్ఎండీఎ పరిధిలో 42 నర్సరీలలో 4.60 కోట్ల మొక్కల పెంపకంతో హైదారబాద్ నగరంలో కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలుడ్రోన్ సర్వేలు, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (+×ూ) మ్యాపింగ్ ద్వారా అటవీ భూముల రక్షణకు ప్రత్యేక చర్యలు వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడంలో మొక్కల పెంపకమే ప్రధాన ఆయుధంప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలి. ప్రతి కుటుంబం ఒక చెట్టుకు బాధ్యత వహించాలిఅప్పుడే వన మహోత్సవంతో రాష్ట్రం హరిత వనంగా అవతరిస్తుందినా అభ్యర్థన మేరకు వన మహోత్సవం-2026 ప్రారంభవోత్సం రోజునే ప్రతి ఏటా "వన సంరక్ష" పురస్కారాల అమలు ఉత్తర్వులు వెలువరించిన సీఎం రేవంత్ రెడ్డిగారి ధన్యవాదాలుప్రతి ఏటా అటవీ సంరక్షణలో నిబద్ధతతో పనిచేస్తున్న సిబ్బందికి పురస్కారాలు ప్రదానం చేస్తాంజాతీయ అటవీ విధానం నిర్దేశించిన 33 శాతం అటవీ విస్తీర్ణ లక్ష్య సాధనకు అందరూ సహకరించాలి'ప్రకృతికి తనకంటూ ఒక భాష ఉంది. కానీ అది నిశ్శబ్దమైనది. మనం మౌనం దాల్చే వరకు ఆ భాష మనకు అర్థం కాదు' అంటూ ప్రకృతితో మనుషులు ప్రేమతో వ్యవహరించాల్సిన అవసరాన్ని నొక్కి చెపుతూ ఓ తత్వవేత్త ప్రేరణాత్మక సూక్తిని ప్రస్తావించిన మంత్రి 'వన మహోత్సవం-2026' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగించిన మంత్రి కొండా సురేఖ గారుపర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తరణ, వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కోవడంలో మొక్కల పెంపకం అత్యంత కీలకమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అన్నారు. గుర్రంగూడ అటవీ ప్రాంతంలో నిర్వహించిన వనమహోత్సవం--2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ గారు ప్రసంగించారు. వనమహోత్సవాన్ని భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వం 1950లో ప్రజా ఉద్యమంగా ప్రారంభించిందని గుర్తు చేసిన మంత్రి, అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో వనమహోత్సవాన్ని మహా ప్రజా ఉద్యమంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలు గత రెండు సంవత్సరాలుగా వనమహోత్సవ కార్యక్రమాలకు అపూర్వ స్పందన అందించారని, "ప్రతి నవజాత శిశువు పేరుతో ఒక మొక్క" అనే ముఖ్యమంత్రి పిలుపు రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ చైతన్యాన్ని పెంచి, పచ్చదనం పెంపు దిశగా సమాజాన్ని ప్రేరేపించిందని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేసి పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ఏడాది నాటిన మొక్కలలో 94 శాతం మొక్కలు విజయవంతంగా పెరుగుతున్నాయని వెల్లడించారు. ఈ ఏడాది రాష్ట్రంలోని 13,242 నర్సరీలలో సిద్ధం చేసిన 16.06 కోట్ల మొక్కలను నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.

# పెజ్జోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల పునఃప్రారంభోత్సవం

**నల్లగొండ,జూన్ 18 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

నల్లగొండ పట్టణంలోని ఎస్ఎల్‌బీసీ ప్రాంతంలో ఉన్న పెజ్జోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల పునఃప్రారంభోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ బిషప్ కరణం ధమన్ కుమార్, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఫాదర్ పెజ్జోని స్థాపించిన సంస్థ విద్యా, సేవా రంగాల్లో అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఆ సేవా స్ఫూర్తిని కొనసాగిస్తున్న ఎఫ్ఎస్ఐ సిస్టర్స్‌ను అభినందించారు. పాఠశాల ద్వారా పరిసర ప్రాంతాల చిన్నారులకు నాణ్యమైన విద్య అందించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. బిషప్ ధమన్ కుమార్ మాట్లాడుతూ చిన్నారులు బాల్యం నుంచే క్రమశిక్షణ, నైతిక విలువలు అలవర్చుకుని విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహ్మద్ అష్రఫ్ అలీ, కేథడ్రల్ పారిష్ పూజారి ఫాదర్ జి. బాలస్వామి, మాజీ వార్డు సభ్యుడు జానయ్య, మాజీ జడ్‌పీటీసీ సహనియుక్త సభ్యుడు పసల శౌరయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. లెప్రసీ హెల్త్ సెంటర్ డైరెక్టర్ సిస్టర్ అంబిక, సిస్టర్ సిసిలీ, సిస్టర్ ఈవ, సిస్టర్ ఆరోక్య మేరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ లీమా, సిబ్బంది సభ్యులు సిస్టర్ గోరేటీ, సిస్టర్ క్రిస్టీనా, సిస్టర్ కాథరిన్, సిస్టర్ జీనత్, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.





# ఫలించిన అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారి కృషి

**అటవీ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక వన సంరక్ష పురస్కారాలు**



అటవీ సంపద సంరక్షణ, విధుల నిర్వహణలో ప్రాణాలకు తెగించి పోరాడుతున్న అటవీశాఖ సిబ్బందికి పతకాలు ఇవ్వాలని గతంలో సీఎం రేవంత్ రెడ్డిగారికి విన్నవించిన మంత్రి కొండా సురేఖవన మహోత్సవం - 2026 ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఇవాళ తెలంగాణ రాష్ట్ర వన సంరక్షణ ప్రతిభా పురస్కార పతక నియమావళి అమల్లోకి తెచ్చిన ప్రభుత్వంఅటవీ సంరక్షణలో విశిష్ట సేవలకు నగదు ప్రోత్సాహకాలతో అవార్డులుఅటవీ శాఖలో సేవాస్ఫూర్తి పెంపునకు కొత్త పురస్కారాల విధానంహర్షాతిరేకాలు వ్యక్తం చేసిన అటవీశాఖ సిబ్బందిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి కొండా సురేఖ గారుతెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ సిబ్బంది అటవీ సంపద పరిరక్షణ, అటవీ భూముల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, అక్రమ కలప, వన్యప్రాణుల ఉత్పత్తుల రవాణా నియంత్రణ, అటవీ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో తమ ప్రాణాలకు తెగించి విశిష్ట సేవలు అందిస్తున్న అటవీ శాఖ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఈ రోజు వన మహోత్సవం - 2026 ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ సంపద సంరక్షణలో ప్రాణాలకు తెగించి పోట్లాడుతున్న అటవీ శాఖ సిబ్బందిని ప్రోత్సహిస్తూ " తెలంగాణ స్టేట్ వన సంరక్ష మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ రూల్స్--2026 (తెలంగాణ రాష్ట్ర వన సంరక్షణ ప్రతిభా పురస్కార పతక నియమావళి )" ను ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఈ నూతన విధానం ద్వారా అటవీ శాఖ సిబ్బంది సేవలను అధికారికంగా గుర్తించి, వారి కృషికి తగిన గౌరవం కల్పించేందుకు నాలుగు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అమల్లోకి తెచ్చింది. తెలంగాణ వన సంరక్ష పతకము రజత పతకం తెలంగాణ ఉత్తమ వన సంరక్ష పతకం వెండి పతకం, తెలంగాణ విశిష్ట వన సంరక్ష పతకం బంగారు పతకం తెలంగాణ ముఖ్యమంత్రి వన శౌర్య పతకం ప్రత్యేక బంగారు పతకం)పేర్లతో నాలుగు పురస్కారాలను ప్రవేశపె అటవీ భూములను ఆక్రమణల నుంచి కాపాడడం, అటవీ నేరాల నియంత్రణ, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ అభివృద్ధి కార్యక్రమాల అమలు, నర్సరీల నిర్వహణ, అటవీ అగ్నిప్రమాదాల నివారణఫలించిన అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారి కృషి
అటవీ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక వన సంరక్ష పురస్కారాలుఅటవీ సంపద సంరక్షణ, విధుల నిర్వహణలో ప్రాణాలకు తెగించి పోరాడుతున్న అటవీశాఖ సిబ్బందికి పతకాలు ఇవ్వాలని గతంలో సీఎం రేవంత్ రెడ్డిగారికి విన్నవించిన మంత్రి కొండా సురేఖవన మహోత్సవం - 2026 ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఇవాళ తెలంగాణ రాష్ట్ర వన సంరక్షణ ప్రతిభా పురస్కార పతక నియమావళి అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం అటవీ సంరక్షణలో విశిష్ట సేవలకు నగదు ప్రోత్సాహకాలతో అవార్డులుఅటవీ శాఖలో సేవాస్ఫూర్తి పెంపునకు కొత్త పురస్కారాల విధానంహర్షాతిరేకాలు వ్యక్తం చేసిన అటవీశాఖ సిబ్బంది

# నేటి నుంచి వనమహోత్సవం -- 2026..

**ప్రతి ఒక్కరం ఒక మొక్క నాటుదాం... ప్రకృతిని పరిరక్షిద్దాం..**

పచ్చని తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం--2026 కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ ఎకో పార్క్‌లో ముఖ్యమంత్రి శ్రీ ఏతీవఋఖౌత్ష్ట్రబీఖుఅబఎబశ్రీఖ గారితో కలిసి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు మొక్క నాటి ప్రారంభించనున్నారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. అదేవిధంగా, ఈ వేదిక నుంచే నిజామాబాద్, కొత్తగూడెం, హనుమకొండ, మెదక్, మహబూబ్‌నగర్, ములుగు, నారాయణపేట, భూపాలపల్లి, సంగారెడ్డి, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో రూ. 17.66 కోట్ల విలువైన అర్బన్ పార్కులు, ఎకో పార్కులు, వన్యప్రాణి సంరక్షణ, జూ ఆధునీకరణ, పర్యావరణ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి గారు ప్రారంభించనున్నారు.














# ఫకీరుగూడెం గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు.

**బొమ్మలరామారం- 1**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం ఫకీరుగూడెం గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, గ్రామంలో సుఖశాంతులు, ఐశ్వర్యాలు నెలకొనాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు గ్రామ దేవతల ఆలయాలు ప్రతీకలని అన్నారు. గ్రామాల్లో ప్రజల ఐక్యత, భక్తి, ఆధ్యాత్మికతకు ఇలాంటి ఆలయాలు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాల్లో ఆలయాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. భక్తి భావంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







# సోలిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

## మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించిన బీర్ల అయిలయ్య గారు, బండ్రు శోభారాణి గారు.

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు, మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి గారు ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం ఎంతో సంతోషకరమైన విషయమని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో మంచినీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో స్వచ్ఛమైన తాగునీరు కీలక పాత్ర పోషిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు బీర్ల అయిలయ్య గారికి ఘన స్వాగతం పలికి తమ సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.







**నకిరేకల్:**

ప్రజలతో మమేకమై, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ ఆప్యాయతకు, ప్రేమకు చిరునామాగా నిలుస్తున్నారు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు. ఈరోజు ఉదయం ఎమ్మెల్యే గారిని పనిమీద కలవడానికి వెలిమినేడు గ్రామానికి చెందిన ఇద్దరు వయోవృద్ధులు ఆయన నివాసానికి వచ్చారు. వారిని చూసిన వెంటనే ఎమ్మెల్యే గారు ఆప్యాయంగా పలకరించి, “ఇంత ఉదయమే వచ్చారు.. టిఫిన్ చేశారా?” అని అడిగారు. వారు ఇంకా టిఫిన్ చేయలేదని చెప్పడంతో వెంటనే వారిని ఇంట్లోకి ఆహ్వానించారు. అనంతరం తానే స్వయంగా టిఫిన్ వడ్డించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజల అవసరాలు, ఆకలి, సమస్యలను గుర్తించి స్పందించాలనే భావనతో వ్యవహరించిన ఎమ్మెల్యే గారి ఈ చర్య అందరినీ ఆకట్టుకుంది. “ప్రజలంతా నా కుటుంబ సభ్యులే” అనే భావనతో వేముల వీరేశం గారు చూపిన ఈ ఆత్మీయత, మానవత్వం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఎమ్మెల్యే గారి నిరాడంబరత, ప్రజల పట్ల ఉన్న ప్రేమాభిమానాలకు ఇది మరో నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.



నకిరేకల్ పట్టణానికి చెందిన జిల్లా శ్రీకాంత్ గారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రజా గాయిని ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క గారు..





**నకిరేకల్ నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పున్న జగన్ మోహన్ గారికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మండల అధ్యక్షుడిగా పున్న జగన్ మోహన్ గారు నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేసి కార్యకర్తలకు అండగా ఉండాలని కోరారు. కొత్త బాధ్యతలు సవ్యంగా నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేయాలని వేముల వీరేశంగారు ఆశాభావం వ్యక్తం చేశారు.





ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్న గారి ఆదేశాల మేరకు, ఈరోజు అంబేద్కర్ నగర్ రోడ్ నెంబర్ 9 లో పర్యటించిన జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ గారు మరియు బస్తీ అధ్యక్షురాలు మంజుల గారు తో కలిసి ఈరోజు అంబేద్కర్ నగర్ లో ఉన్న వంటి సమస్యలను అధికారు దృష్టికి తీసుకెళ్లిన కాటూరి రమేష్ వెంటనే అధికారులు స్పందించి అంబేద్కర్ నగర్ కు సంబంధించిన అధికారి హరిబాబు వచ్చి బస్తి లో ఉన్నవంటి సమస్యలను చూసి ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది.. స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రజలకు భరోసాను కల్పించారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కే. శ్రీనివాస్ గారు, పి. ఉపేంద్ర గారు, కే. చంద్రమ్మ గారు, సి. విజయ రావు గారు, పీ. లక్ష్మి గారు, వి. మధుగారు, తదితరులు పాల్గొన్నారు

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



## సెమీఫైనల్‌లో సింధుకు ఓటమి

### యమగుచి చేతిలో పరాజయం


### టోర్నమెంట్ నుంచి నిష్క్రమణ

భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. 2026 ఆస్ట్రేలియా ఓపెన్? సెమీఫైనల్? మ్యాచ్?లో ఓడిపోయింది. శనివారం జరిగిన సెమీస్?లో జపాన్ క్రీడాకారిణి అకానె యమగుచిని ఢీకొట్టిన సింధు 22-20, 21-12 తేడాతో ఓడిపోయి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. దీంతో 2026లో తొలి టైటిల్ కోసం సింధు ఎదురుచూపులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ మ్యాచ్?లో తొలి సెట్ హోరాహోరీగానే సాగింది. యమగుచికి సింధు అద్భుతంగా బదులిచ్చింది. బ్రేక్ టైమ్? దాకా సింధునే ఆధిక్యంలో ఉంది. అయితే విరామం తర్వాత యమగుచి పుంజుకుంది. వరుసగా ఆరు పాయింట్లు గెలుచుకుని మ్యాచ్‌పై పట్టు సాధించింది. సింధు కూడా తిరిగి పుంజుకుని మళ్లీ లీడ్?లోకి వచ్చింది. ఇలా ఈ సెట్? చివరిదాకా ఉత్కంఠభరితంగా సాగింది. ఆఖరికి సింధు 22- 20 తేడాతో మొదటి సెట్‌ను కోల్పోయింది. ఇక రెండో సెట్ దాదాపు వన్?సైడ్?గా మారింది. యమగుచి ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించింది. వరుసగా ఏడు పాయింట్లు రాబట్టి 13- 6తో మ్యాచ్‌పై పట్టు నిలుపుకుంది. ఆ తర్వాతా జోరు కొనసాగించిన యమగుచి రెండో సెట్?ను 12- 21 భారీ తేడాతో నెగ్గి మ్యాచ్?లో విజయం సాధించింది. వరసగా రెండు సెట్లలో నెగ్గిన యమగుచి ఫైనల్?కు దూసుకెళ్లింది. ఇక రేపు జరగనున్న ఫైనల్‌లో యమగుచి, థాయ్‌లాండ్‌కు చెందిన పోర్న్‌పావి చోచువాంగ్‌తో తలపడనుంది.కాగా, ఈ ఏడాది సింధు ఇప్పటిదాకా ఒక్క టైటిల్ కూడా నెగ్గలేదు. ఆమె ఈ టోర్నీకి ముందు సింగపూర్, థాయ్?లాండ్, ఇండోనేసియా ఓపెన్ సూపర్ టోర్నీల్లో క్వార్టర్ ఫైనల్? దాకా వెళ్లింది. కానీ క్వార్టర్స్?లో ఓడిపోయింది. ఇక మలేసియా ఓపెన్ 500లోనూ సెమీఫైనల్? దాకా చేరుకుంది.



## జీ5లో ఫిఫా వరల్డ్ కప్..

ఫిఫా వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి కొన్ని రోజుల ముందే ఇండియాలోని ఫుట్‌బాల్ ఫ్యాన్స్‌కు ఒక బిగ్ గుడ్ న్యూస్ అందింది. ఇండియాకు చెందిన ప్రముఖ బ్రాడ్‌కాస్టర్లు ఫిఫా సంస్థతో రేట్ల విషయంలో చర్చల లూప్‌లో ఇరుక్కుపోయిన వేళ, జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంది. తన సరికొత్త స్పోర్ట్స్ ఛానెల్ 'యునైట్8'), డిజిటల్ ప్లాట్‌ఫామ్ జీ5 ల ద్వారా ఈ మెగా టోర్నీని ఇండియాలో టెలికాస్ట్ చేయనుంది. ఈ బిగ్ డెసిషన్ వెనుక ఉన్న లాంగ్ టర్మ్ విజన్ గురించి యునైట్8 స్పోర్ట్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ భవేష్ జనవ్లేకర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఫిఫా వరల్డ్ కప్ రైట్స్ కోసం ఇతర పెద్ద నెట్‌వర్క్‌లు వెనకడుగు వేసినా జీ గ్రూప్ ఎందుకు ముందుకు వచ్చిందనే దానికి భవేష్ క్లారిటీ ఇచ్చారు. స్పోర్ట్స్ అనేది తమకు షార్ట్ టర్మ్ గేమ్ కాదని, మార్కెట్ శబ్దాలను పట్టించుకోకుండా లాంగ్ టర్మ్ స్ట్రాటజిక్ నమ్మకంతోనే ఈ డెసిషన్ తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఫిఫా వరల్డ్ కప్ అనేది కేవలం ఒక టోర్నమెంట్ మాత్రమే కాదని, గ్లోబల్ స్పోర్ట్స్ ఇండస్ట్రీలో ఒక స్ట్రాంగ్ ఫౌండేషన్ క్రియేట్ చేయడానికి ఇది హెల్ప్ అవుతుందని చెప్పారు. ఇండియాలో యంగ్ అండ్ డిజిటల్ వ్యూయర్స్ ఇంట్రెస్ట్స్ మారుతున్నాయని, అందువల్ల మల్టీలింగ్వల్ కవరేజ్, రీజనల్ లాంగ్వేజెస్ సపోర్ట్‌తో ఈ మ్యాచ్‌లను అందరికీ అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. ఇండియాలో కేవలం క్రికెట్ మాత్రమే కాకుండా ఫుట్‌బాల్, కబడ్డీ లాంటి ఆటలకు కూడా విపరీతమైన క్రేజ్ పెరుగుతోందని భవేష్ అన్నారు. వెస్ట్ బెంగాల్, కేరళ, గోవా, నార్త్ ఈస్ట్ రాష్ట్రాల్లో ఫుట్‌బాల్‌కు ఒక కల్చరల్ కనెక్ట్ ఉందని గుర్తు చేశారు. ఆల్రెడీ జీ5 ద్వారా కలకత్తా ఫుట్‌బాల్ లీగ్, బెంగాల్ సూపర్ లీగ్ లను ప్రసారం చేసి సక్సెస్ అయ్యామని చెప్పారు. ఐఎల్‌టి20, యూపీ కబడ్డీ లీగ్ లాంటి ప్రాపర్టీస్ ద్వారా ఇండియా అంతటా అన్ని ప్రాంతాల ఆడియన్స్‌కు రీచ్ అవ్వడమే తమ టార్గెట్ అని వెల్లడించారు. టైమ్ జోన్ తేడాల వల్ల రాత్రి పూట మ్యాచ్‌లు ఉన్నప్పటికీ, ఇండియాలోని క్రేజీ ఫుట్‌బాల్ లవర్స్ ఖచ్చితంగా లైవ్ చూస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



## పరాగ్వేను 4-1 తేడాతో చిత్తు చేసిన అమెరికా

ప్రపంచంలోనే అతిపెద్ద ఫుట్‌బాల్ టోర్నమెంట్ 2026 ఫిఫా వరల్డ్ కప్‌లో ఆతిథ్య అమెరికా జట్టు అద్భుతమైన బోణీ కొట్టింది. శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లోనే పరాగ్వే జట్టును 4-1 తేడాతో చిత్తుచేసి టోర్నీలో మొదటి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సదరన్ కాలిఫోర్నియాలోని సోఫీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌కు అభిమానులు భారీగా తరలివచ్చారు. 1994 తర్వాత మళ్లీ అమెరికా గడ్డపై ఫిఫా వరల్డ్ కప్ మ్యాచ్ జరగడంతో ఫ్యాన్స్ స్టేడియంను హోరెత్తించారు. ఆ అంచనాలకు తగ్గట్టుగానే అమెరికా ఆటగాళ్లు మైదానంలో చెలరేగిపోయారు. మ్యాచ్ మొదలైన ఏడో నిమిషంలోనే అమెరికా గోల్స్ ఖాతా తెరిచింది. అమెరికా స్టార్ ఆటగాడు పులిసిక్ ఇచ్చిన అద్భుతమైన పాస్‌ను వెస్టన్ మెక్కెన్నీ అందుకోగా పరాగ్వే ఆటగాడు డామియన్ బొబాడిల్లా పొరపాటున చేసిన సెల్ఫ్ గోల్?తో అమెరికాకు 1-0 లీడ్ దక్కింది. ఆ తర్వాత 31వ నిమిషంలో ఫోలారిన్ బలోగున్ అమెరికాకు రెండో గోల్ అందించాడు. హాఫ్ టైమ్ ముగిసే సమయానికి బలోగున్ మరోసారి పరాగ్వే డిఫెండర్లను ఏమార్చి అద్భుతమైన గోల్ చేశాడు. దీంతో ఫస్ట్ హాఫ్ పూర్తయ్యే సరికి అమెరికా 3-0 ఆధిక్యంలోకి వెళ్లిపోయి మ్యాచ్‌ను తమ కంట్రోల్?లోకి తీసుకుంది. సెకెండ్? హాఫ్‌లో 73వ నిమిషంలో పరాగ్వే ఆటగాడు మౌరిసియో గోల్ కొట్టాడు. దీంతో అమెరికా లీడ్ 3-1కి తగ్గింది. ఆట అదనపు సమయంలో అమెరికా (90ం8 నిమిషాల వద్ద) ప్లేయర్ గివోన్ని రీనా అదిరిపోయే గోల్ కొట్టి 4-1 తేడాతో తన జట్టును గెలిపించాడు. పరాగ్వే (37 శాతం)తో పోలిస్తే బంతిపై నియంత్రణ యూఎస్?కే (63 శాతం) ఎక్కువగా ఉంది. ఈ మ్యాచ్‌లో అమెరికా విన్నింగ్ గోల్స్ వెనుక కీ రోల్ ప్లే చేసిన పులిసిక్ ఫస్ట్ హాఫ్ చివర్లో గాయపడ్డాడు. పరాగ్వే ఆటగాళ్లు బంతిని లాక్కునే క్రమంలో అతని కాలిపై గట్టిగా తన్నడంతో కోచ్ మారిసియో పోచెట్టినో వెంటనే అలర్ట్ అయ్యాడు. టోర్నీ ఇంకా చాలా రోజులు ఉండటంతో ఎలాంటి రిస్క్ తీసుకోకుండా హాఫ్ టైమ్‌లోనే పులిసిక్‌ను మైదానం నుంచి బయటకు పిలిపించి అతని స్థానంలో సెబాస్టియన్ బెర్హాల్టర్‌ను గ్రౌండ్ లోకి దించాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA




## మా ఇంటి బంగారం సమంత కోసం వెయిటింగ్

మా ఇంటి బంగారం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి సమంత. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాని నందినీ రెడ్డి తెరకెక్కించారు. ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు నిర్మించారు. దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈ నెల 19న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇది సెన్సార్ పనులు పూర్తి చేసుకుని యూఏ సర్టిఫికెట్‌ను అందుకుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించింది. 'కుటుంబ భావోద్వేగాలతో నిండిన యాక్షన్ చిత్రమిది. ప్రేక్షకులు పెట్టే డబ్బులకు.. వెచ్చించే సమయానికి.. అన్నింటికీ న్యాయం చేసేలా ఉంటుంది'




## హిట్ అండ్ రన్ ..క్రైమ్ థ్రిల్లర్

సంజయ్ రావ్, నటాషా సింగ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'హిట్ అండ్ రన్'. క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో రాబోతున్న ఈ సినిమాను సతీష్ రెడ్డి అల్లం, కె. శేఖర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి సాయి కృష్ణ సాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన సంజయ్ రావ్ పాత్ర, ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్నాయి. 'హిట్ అండ్ రన్' కాన్సెప్ట్ తెలిసేలా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ 'హిట్ అండ్ రన్' సినిమాలోని హీరోయిన్ పాత్రకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. నటాషా సింగ్ ఈ సినిమాలో రిపోర్టర్ సాక్షి అనే పాత్రలో కనిపించనున్నారు. పోస్టర్‌లో కనిపిస్తున్న కారు, వెనకాల ఉన్న డీటైల్స్ అన్నీ కూడా ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. ఇక హీరోయిన్ లుక్ కూడా చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. త్వరలోనే మేకర్స్ 'హిట్ అండ్ రన్' టీజర్‌తో అందరినీ మెస్మరైజ్ చేయనున్నారు. ఈ సినిమాకి ప్రిన్స్ హెన్రీ సంగీతాన్ని అందిస్తున్నారు. డి. వెంకట్ ప్రభు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే... ఇప్పటికే మోడల్‌గా రాణిస్తూ, పలు కమర్షియల్ యాడ్స్ లో నటిస్తున్న నటాషా సింగ్ తెలుగులో 'హైలెస్సో' మూవీలోనూ యాక్ట్ చేస్తోంది. సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో నటాషాతో పాటు నక్ష శరణ్ హీరోయిన్ నటిస్తోంది. అలానే అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తోంది. 'హైలెస్సో' మూవీ తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల కానుంది. 'హిట్ అండ్ రన్, హైలెస్సో' చిత్రాలతో నటాషా ఎలాంటి గుర్తింపు తెచ్చుకుంటుందో చూడాలి.



## ఆల్ఫా టీజర్ విడుదల

### భారీ యాక్షన్ సీన్లతో కొత్తగా ఆలియా భట్

యశ్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ నుంచి వస్తున్న 7వ సినిమా 'ఆల్ఫా' టీజర్ బుధవారం విడుదలైంది. శివ్ రావల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ చిత్రంగా వస్తున్న ఈ సినిమాలో అలియా భట్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపించింది. ఈ టీజర్‌లో అలియా భట్ ఒక ట్రైన్డ్ కిల్లర్‌గా శత్రువులపై విరుచుకుపడుతూ కనిపించగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఆమెకు తండ్రిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అలియా భట్ కేవలం ఒక సాధారణ అమ్మాయిలా కాకుండా, చిన్నప్పటి నుంచే పోరాటాల మధ్య పెరిగిన ఒక ప్రమాదకరమైన హంతకురాలిగా కనిపించబోతుంది. భారీ యాక్షన్ సీన్లు, గన్ష÷ట్లు, ÷టింగ్‌లతో ఆమె అదరగొట్టింది. ఈ టీజర్ సినిమాలోని యాక్షన్‌ను చూపించడమే కాకుండా, అలియా భట్, బాబీ డియోల్ పాత్రల మధ్య ఉండే బలమైన బంధాన్ని కూడా చూపిస్తోంది. మరోవైపు ఈ సినిమాలో మరో హీరోయిన్ శర్వరి కూడా నటిస్తోంది. రాబోయే రోజుల్లో ఆమె పాత్రకు సంబంధించిన వివరాలను చిత్ర బృందం ప్రకటించనుంది. బాలీవుడ్‌లో ఇద్దరు హీరోయిన్లు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న అరుదైన భారీ యాక్షన్ సినిమా ఇది. యాక్షన్, సెంటిమెంట్, సస్పెన్స్, కామెడీ కలబోతగా వస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ స్పై థ్రిల్లర్ మూవీ 2026, జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434